జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 27 , ఏప్రిల్, 2025
www.prajajyothinews.com



## భూ సమస్యలను న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేయాలి



## ఆసరా లస్యం





- -చేయూత పెన్షన్ల పంపిణీ జాప్యం...
- - పింఛన్ల కోసం వృద్ధులు, వికలాంగులు పోస్టఫీస్ చుట్టూ ప్రదక్షిణాలు...
- -పెన్షన్ల పంపిణీలో అక్రమాలు
- -16 రూపాయలు ఇవ్వని పోస్టల్ సిబ్బంది

నిడమనూరు,మే 26 (ప్రజాజ్యోతి): వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూత పథకం కింద పెన్షన్ల పంపిణీలో జాప్యం జరుగుతోంది. దీంతో వృద్ధులు, వికలాంగులు పోస్టల్ కార్యాలయం చుట్టూ తిరగడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఈనెల 21 నుంచి 28 పింఛన్ల పంపిణీ కోసం షెడ్యూలు విడుదల చేసి, దానికి అనుగుణంగా పోస్టల్ కార్యాలయాలకు నిధులు అందజేస్తుంది... కానీ నిడమనూరు మండలంలో ప్రతినెల గ్రామీణ అభివృద్ధి సంస్థ పేర్కొనే చివరి రెండు రోజుల్లో మాత్రమే పింఛన్ల పంపిణీ జరుగుతుంది. పోస్టల్ అధికారుల నిర్లక్ష్యము, నిధుల విడుదల జాప్యమో కానీ ప్రతినెలా వృద్ధిలు వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు... ఇటీవల పింఛన్ల పంపిణీ పై జిల్లా కలెక్టర్ ఇలాంటి పార్టీ మిర్యాలగూడ లో సమావేశం ఏర్పాటు చేసి సక్రమంగా అందించాలని ఆదేశించిన.. ఈ నెలలో కూడా జాప్యం చేస్తున్నారు...16 రూపాయలు ఇవ్వడంలో కూడా పోస్టల్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వృద్ధులు వికలాంగులు మిగతా 16 రూపాయలు ఇవ్వమంటే...

## భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనది

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**




నల్గొండ మే 26(ప్రజాజ్యోతి ప్రతినిధి): భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల ధ్రువపత్రాల పరిశీలన, సామగ్రి పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నెల 26 నుండి సుమారు 50 పనిదినాలు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే, ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర

## నెల రోజుల్లో రైతులకు సాగునీరు అందిస్తాం

- - 500 కోట్లతో మూడు కాలువలకు అభివృద్ధి పనులు
- -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- -పిలయపల్లి కాలువ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం



## ప్రజావాణి లో 79 ధరఖాస్తులు



- తెలంగాణ అవతరణ దినోత్సవంకి ఏర్పాట్లు చేయాలి
- మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించాలి
- వనమహోత్సవంకి శాఖల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

# అంగరంగ వైభవంగా గుర్రప్ప జాతర!



**నడిగూడెం, మే 26, ప్రజాజ్యోతి:** నడిగూడెం మండలం ,రామాపురం ఊర చెరువు కట్టపై రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న,పురాతన మర్రిచెట్టు వద్ద వెలసిన, యాదవుల కుల ఆరాధ్య దైవమైన శ్రీ బాల గుర్రప్ప దేవాలయం వద్ద మూడేళ్లకు ఒకసారి జరిగే జాతర అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది మహిళ భక్తులు బోనాలతో తరలి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న రామాపురం బాలగుర్రప్ప దేవాలయం, దినదినాభివృద్ధి చెందుతుంది. ప్రతి ఆదివారం పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. బాల గుర్రప్ప తో పాటు లింగమంతుల ,చౌడమ్మ ,సరస్వతి , శ్రీకృష్ణుడు, ఇటీవల కాలంలో గ్రామస్తులు నూతనంగా నిర్మించారు. మూడేళ్లకి ఒకసారి జరిగే ఈ జాతరకు గ్రామస్తులు పార్టీలకు, కులమతాలకు అతీతంగా బంధువులను పిలుచుకొని, జాతర నిర్వహిస్తుంటారు. వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకుంటారు. గతంలో అనేకసార్లు ఊడల మర్రిగా పేరుపొందిన గుర్రప్ప గుడి వద్ద టెలిఫిలిమ్స్ షూటింగ్స్ నిర్వహించారు. మూడేళ్లకు ఒకసారి జరిగే జాతరలో పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొంటారని పూజారులు గంధం కోటయ్య ,వెంకటేశ్వర్లు, మల్లయ్యలు తెలిపారు.



# ప్రయివేట్ పాఠశాలలో పాఠ్య పుస్తకాల విక్రయాలను నిషేదించాలి



**భువనగిరి,మే 26 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో మరియు పట్టణం లోని,ప్రయివేట్ పాఠశాల లోపాఠ్యపుస్తకాల విక్రయాలను నిషేదించాలని,జిల్లా అదనపు కలెక్టర్ వీర రెడ్డి కి ఎన్ ఎస్ యు ఐ,జిల్లా ఉపాధ్యక్షులు నోముల తరుణ్ ,సోమవారం గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాటా ్లడుతూ ప్రయివేట్ పాఠశాల లో అక్రమంగా,పాఠ్యపుస్తకాల ముద్రించి,వేల రూపా యలకు విక్రయిస్తూ,లక్షల రూ,సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. అమ్మకాలపై నియ ంత్రణ చేపట్టాలని డిమాండ్ చేసారు. అదే విధంగా అడ్మిషన్ ఫీజుల పేరిట కూడా వేలల్లో వసూలు చేస్తున్నారని,ఆవేదన వ్యక్తం చేసారు.ప్రయివేట్ పాఠశాల లు అధిక ఫీజులు వసూలు చేయకుండా ప్రభుత్వం,చొరవ తీసుకొని,విద్యార్థులకు తల్లి దండ్రుల కు,ఉపశమనం కలిగించాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రయివేట్ పాఠశాలలపై కమిటీ వేసి, కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రయివేట్ పాఠశాల లో 25% ఉచిత సీట్లు అందజేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి శరత్ మరియు ఎన్ఎస్యుఐ నాయకులు జానకిరామ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనది

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్గొండ మే 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):** భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల ధ్రువపత్రాల పరిశీలన, సామగ్రి పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నెల 26 నుండి సుమారు 50 పనిదినాలు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే, ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయం లో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లది కీలక పాత్ర అని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ 150 మంది లైసెన్స్ సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు. కాగా జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ల కై మీ- సేవ ద్వారా 819 మంది దరఖాస్తు చేసుకోగా, మొదటి విడతన సోమవారం 409 మంది ధ్రువపత్రాలు పరిశీలించడం జరిగింది. 2 వ విడత ఆగస్టులో మరో 410 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. లైసెన్స్ సర్వేయర్లకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఇంచార్జ్ ఏ డి సుజాత, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ రమణయ్య, సూపరింటిండెంట్ రాధాకృష్ణ, తదితరులు హాజరయ్యారు.




# ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ క్రీడలు ప్రారంభం

### విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి







**కోదాడ టౌన్, మే 26 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణి ంచాలని కోదాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్,బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు లామ్ దేవరాజ్ లు అన్నారు. కోదాడ పట్టణంలోని స్థానిక సీసీ రెడ్డి పాఠశాలలో కోదాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలను వారు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగాల్లో క్రీడ కోటాలో అవకాశాలు పొందవచ్చు అన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన పోటీలలో ప్రథమ స్థానంలో నల్గొండ జట్టు, ద్వితీయ స్థానంలో కోదాడ జట్టు, తృతీయ స్థానంలో హుజూర్నగర్ జట్టులు నిలిచాయి. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు మేమెంటోళతోపాటు మెడల్స్ ను అందించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కోదాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు లామ్ దేవరాజు, కాంగ్రెస్ నాయకులు పిల్లుట్ల శ్రీను, దాత కం దుల చంద్రశేఖర్, ఫాదర్ తుమ్మ జోసెఫ్ రెడ్డి, బొలిశెట్టి రాము, ఎబినేజర్, వినయ్ భాస్కర్, హేమంత్ సాయి, అర్జున్, గోపి, రామన్న, బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వబడులు నిలబడాలి... చదువుల్లో అంతరాలు పోవాలి

**విద్య.. వైద్యం ప్రభుత్వ బాధ్యత**

**పౌర స్పందన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు,**

**మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

**తెలంగాణ పౌరస్పందన వేదిక ప్రచార జాతకు**

**కోదాడలో ఘన స్వాగతం**

**కోదాడ టౌన్, మే 26 ( ప్రజా జ్యోతి):** తెలంగాణ చదువుల్లో మార్పులు రావాలని తెలంగాణ పౌర స్పందన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు,తాజా మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో విద్యా వైద్యం ప్రభుత్వ బాధ్యత అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రచార జాత కోదాడకు చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల విద్య తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. ప్రభుత్వం సమూలమైన మార్పులతో తగు చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వ బడులు నిలబడతాయి అన్నారు. ప్రభుత్వ బడులు నిలబడాలంటే చదువుల్లో అంతరాలు పోవాలని ఉన్నోడి పిల్లలైనా లేనోడి పిల్లలైనా ఒకే బడిలో చదవాలన్నారు. అంతరాలు లేని చదువుకై అందరూ మాట్లాడాలని పిలుపునిచ్చారు. పౌర స్పందన వేదిక ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు కృషి చేస్తుందని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రచార జాత ద్వారా ప్రజలకు చైతన్యం కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు ఇందులో భాగంగా నేడు నల్గొండ నుండి బయలుదేరిన యాత్ర నకిరేకల్, సూర్యాపేట కోదాడ డివిజన్లకు చేరిందన్నారు ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ఏ మంగ జిల్లా అధ్యక్షులు ఆర్ ధనమూర్తి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బుర్ర సుధారాణి , జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటరమణ, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు , ఎన్ నాగేశ్వరరావు, పాండురంగ చారి, జిల్లా టీఎస్ యుటిఎఫ్ డివిజన్ బాధ్యులు ఆంజనేయులు బాబు వెంకటేశ్వర్ రెడ్డి బచ్చయ్య మోతిలాల్ ఖాజామీయా మైసయ్య సైదిరెడ్డి ,నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# కుండల తయారీ శిక్షణ కేంద్రానికి భూమి కేటాయించండి

## 15 ఏళ్లుగా కబ్జాలో ఉన్న ఆ స్థలాన్ని కేటాయించండి కలెక్టర్ ను కోరిన సంస్థాన్ నారాయణపురం గ్రామ కుమ్మరులు



**సంస్థాన్ నారాయణపురం,మే 26, (ప్రజాజ్యోతి) :** కుమ్మరి కుండలను తయారు చేసే శిక్షణ కేంద్రానికి స్థలం కేటాయించి కుమ్మరి వృత్తిని ఆదుకోవాలని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కుమ్మరి కులస్తులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావును కోరారు. సోమవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కుమ్మరి శాలివాహన సంఘానికి చెందిన నాయకులు కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన కుమ్మరి కాలనీ ప్రక్కన ఉన్న గ్రామపంచాయతీకి చెందిన కందకమ భూమిలో గత 15 ఏళ్లుగా కుమ్మరి కుండలను తయారుచేసి కాల్చుతూ ఆ స్థలంలో కబ్జాలో ఉన్నామన్నారు. నారాయణపురంలో సుమారు 700 వరకు కుమ్మరి కులానికి చెందిన ప్రజలము ఉన్నామని వారందరికీ పనులు లేక చేసే కుమ్మరి వృత్తి తో జీవనం గడవక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అంతరించిపోతున్న కుమ్మరి వృత్తిని నూతన విధానంలో ప్రభుత్వం శిక్షణ ద్వారా నేర్పిస్తున్నమున శిక్షణ కోసం ఈ కందకం భూమిని కేటాయించాలని కోరారు. కుండల తయారీ లో వస్తున్న నూతన పద్ధతులను నేటి యువతీ యువకులకు శిక్షణ ద్వారా నేర్పించి ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందని తెలిపారు. గత మునుగోడు ఉప ఎన్నికల్లో అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు, కుమ్మరి వృత్తి శిక్షణ కేంద్రానికి ఈ కందకం భూమిని కేటాయించాలని గత గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ఆదేశించారని తెలిపారు. అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ స్థలాన్ని కుమ్మరి వృత్తిదారులకు కేటాయిస్తూ తీర్మానం సైతం చేసిందన్నారు. అ కందకం స్థలంలో గత 15 సంవత్సరాలుగా కుమ్మర్లు కుండలు తయారు చేసి అక్కడే వాములు పెట్టి కాల్చుకుంటూ వృత్తి జీవనాన్ని సాగిస్తున్నట్లు తెలిపారు. అట్టి స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. ఆ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కుండల తయారీ శిక్షణ కేంద్రానికి కేటాయించి అంతరించిపోతున్న కులవృత్తిని కాపాడాలని, నూతన పద్ధతుల్లో నేర్చుకోవడానికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి హక్కుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు అంజయ్య, కుమ్మరి సంఘం గ్రామ అధ్యక్షుడు చిలువేరు నరసింహ, మాజీ అధ్యక్షుడు చిలువేరు అంజయ్య, సంఘం నాయకులు చిలువేరు నాగయ్య, చిలువేరు సైదులు, చిలువేరు పెద్ద సోమయ్య, చిలువేరు హమాలి అంజయ్య, చిలువేరు మురళి తదితరులు పాల్గొన్నారు.

# కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు రెండు అవార్డులు కైవసం



**భూదాన్ పోచంపల్లి, మే 26 (ప్రజాజ్యోతి)** 2024-25 సంవత్సరానికి బి 2 బి ఇన్ఫో మీడియా ఆధ్వర్యంలో అందజేసిన అవార్డుల ప్రదానోత్సవంలో పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు బెస్ట్ కో అపరేటివ్ బ్యాంక్ ఇన్ ఇండియా మరియు బెస్ట్ యూత్ లీడర్ ఆప్ థి ఇయర్ 2 అవార్డులు కైవసం చేసుకుంది. ఈ అవార్డులను శుక్రవారం రోజున బి 2 బి ఇన్ఫో మీడియా సుమిత్ జోషి చేతుల మీదుగా బ్యాంకు చైర్మన్ తడక రమేష్, సీఈఓ సేత శ్రీనివాస్ అందుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ బ్యాంక్ డిపాజిట్లు 236. 54 కోట్లు, మంజూరీ చేసిన రుణాలు 167.98 కోట్లని, వచ్చే మార్చ్ నాటికి బ్యాంక్ యొక్క శాఖలు 22నకు పేరగనున్నాయని తెలిపారు. అనంతరం పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చెర్మన్ భారత రాజేంద్రప్రసాద్ కర్నాటి బాలసుబ్రహ్మణ్యం ఏలె హరిశంకర్ సూరేపల్లి రమేష్ రాపోలు వేణు గుండు కావ్య కర్నాటి భార్గవి కొండమడుగు ఎల్లస్వామి బిట్టు భాస్కర్ మక్తాల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహాలను కుటుంబాలకు ఇవ్వకపోవడం క్రూరత్వమే

## -మానవీయ విలువలను మంటగల్పుతున్నారు
## - శవాలను చూసి రాజ్యం వనికిపోతుంది
## -అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవాలి
## - మట్టి మనిషి వేనపల్లి పాండురంగారావు



**నల్గొండ మే 26 (ప్రజా జ్యోతి)** చతిస్గడ్ రాష్ట్రంలో నారాయణపూర్ అడవులలో మే 21 న బూటకపు ఎన్కౌంటర్ లో మరణించిన తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన మావోయిస్టుల మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పజెప్పకపోవడం కేంద్ర, రాష్ట్ర( చతిస్గడ్) ప్రభుత్వాల యొక్క క్రూరత్వానికి నిదర్శనమని ప్రజాసంఘాల నేతలు అన్నారు. మృతదేహాల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అమానవీయ ఘటనను నిరసిస్తూ నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవన్ లో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల బాధ్యులు మట్టి మనిషి వేనపల్లి పాండురంగారావు మాట్లాడుతూ... రాజ్యం శవాలను చూసి కూడా వనికి పోతుందని, చనిపోయిన మృతదేహాలు కూడా పాలకులను భయపెడుతున్నాయంటే వారు ఎంత శక్తివంతులో ప్రజలు,సమాజం గమనించాలన్నారు. గుజరాత్ లో ప్రారంభించిన నరమేదాన్ని దేశం మొత్తం వ్యాప్తి చేస్తున్నారని అంధోళన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన నంబాల కేశవరావు, నాగేశ్వరరావు,విజయలక్ష్మి,రాకేష్ సంగీత మృతదేహాలను మాత్రమే ఇవ్వకపోవడానికి గల కారణాలేమిటో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ముందు ఉంచాలన్నారు. మృతదేహాల పట్ల రాజ్యానికి ఎందుకు ఇంత శత్రుత్వం అన్నారు. శత్రువు చనిపోయినప్పటికీ కడసారి చూడాలని సాంప్రదాయాల్లో పేర్కొనబడిందని ఆ సాంప్రదాయ మర్యాదలను కూడా కేంద్ర ప్రభుత్వం గౌరవించకపోవడం శోచనీయమన్నారు.ఐదు రోజులుగా ఆయా మృతదేహాలకు సంబంధించిన కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నా చతిస్గడ్ రాష్ట్ర ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వం గానీ ఇవ్వకుండా బెదిరింపులకు గురి చేస్తున్నారని ఇంతటి అమానవీయ ప్రభుత్వాలను ప్రజలు ఎండగట్టాలన్నారు. కనీసం శవాలను భద్రపరచకపోవడం ఏ సంస్కారానికి నిదర్శనం అన్నారు.మానవీయ విలువలను మానవతా దృక్పథాన్ని మనుషులను ప్రేమించడం అనే విలువలకు దయా కరుణ జాలి అని వాటిని ధ్వంసం చేయడంలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం క్రూరంగా వ్యవహరిస్తుంది అన్నారు.సంస్కారాల్లోకెల్లా మృతదేహాలకు చేసే అంతిమ సంస్కారం గౌరవప్రదంగా ఉంటుందని తక్షణమే ఆ శవాలను బంధువులకు కుటుంబాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు.కార్పొరేటు సామ్రాజ్యవాదం పెట్టుబడిదారుల కోసం రాజ్యం ఎంత స్థాయికైనా దిగజారుతుందనడానికి నారాయణపూర్ అమరవీరుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే ఇందుకు నిదర్శనం అన్నారు. న్యాయస్థానం జోక్యం చేసుకొని శవాలను కుటుంబాలకు అప్పగించే విధంగా ఆదేశాలు జారీ చేయాలన్నారు.శవాల పట్ల ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న దుర్మార్గపు విధానాలను ప్రజలు మేధావులు బుద్ధి జీవులు ప్రజాస్వామికవాదులందరు ఐక్యమై ప్రతిఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల బాధ్యులు సుధాకర్ రెడ్డి,పందుల సైదులు, రామయ్య, జానకిరామ్ రెడ్డి, పన్నాల గోపాల్ రెడ్డి,పాలడుగు నాగార్జున,కోమటిరెడ్డి అనంతరెడ్డి,,తోట నరసింహచారి,మోతుకూరి శ్రీనివాస్,ఆర్.శ్రీనివాస్,యాదగిరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రఫెల్ ఫాదర్ మృతి చాలా బాధాకరం టీపీసీసీ సభ్యులు పి ఏ సి ఎస్ చేర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి



**కొండమల్లేపల్లి,మే 26,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలో చిన్నఅడిశర్లపల్లి సంజీవని ట్రస్ట్ చైర్మన్ రఫెల్ ఫాదర్ గత పాతిక సంవత్సరాల నుంచి కొండమల్లే పల్లి దేవరకొండ ప్రాంతాలలో అప్పుడు కరువు పీడిత ప్రాంతాలుగా ఉన్నటువంటి ఈ ప్రాంతాలు మరియు ఈ ప్రాంతాల్లో గ్రామాల్లో అందుబాటులో ఉంటూ వారికి స్వయం ఉపాధి కాలిపించి చాలా రకాలుగా సేవలు అందించినారు. అటువంటి మహాను బావుడు కోల్పోవడం తీరని లోటు గ భవిస్తూ వారి కుటుంబ సభ్యులకు నాయొక్క ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ వారి ఆత్మ కు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ నను వారి యొక్క మృతికి సంతాపం తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో వారితో మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు,వస్కుల కృష్ణయ్య,గాజుల రాజేష్ , వనం శ్రీను, అరవింద్ నాయక్, పోలేని యాదయ్య,చెట్టుపల్లి శ్రీను తదితరులు ఉన్నారు.

# ఎండ్ సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన - కంపసాగర్ పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్ఎన్.లింగయ్య



**నిడమనూరు,మే 26(ప్రజాజ్యోతి ):** సాగులో ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు శాస్త్రవేత్తలు కృషి చేయాలని కంపసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ఎన్.లింగయ్య అన్నారు. సోమవారం మండలలోని శాఖాపురం గ్రామంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు పాల్గొని వారు మాట్లాడుతు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సాగులో మెళకువలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి అధిక దిగుబడులు సాధించేందుకు దోహద పడాలన్నారు. అనంతరం కంపసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ వి.శ్రీధర్ సాగులో యూరియా మోతాదును తగ్గించడం, పంట మార్పిడి, సాగునీటి ఆదాపై రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో నిడమానూరు ఏవో ముని కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్ చంద్ర, సుర్యనారాయణ, రామకృష్ణ,నాయకులు , తదితరులు,పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి అందజేత

**తుర్కపల్లి మండలం, మే( 26 ప్రజా జ్యోతి)** మాదాపూర్ గ్రామానికి చెందిన పనగట్ల వెంకటేశంకు నీమ్స్ హాస్పిటల్ లో బ్రెయిన్ సర్జరీ అవసరం కోసం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి ని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పనగట్ల సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకరి సెట్టయ్య, పలుగుల శ్రీనివాస్, ఒగ్గు కృష్ణ, గడ్డమీది నిఖిల్, శివ, ఇంద్ర పాల బాలకృష్ణ, యాట పెంటయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు



## గురుకులాల రద్దు అణగారిన వర్గాలకు చదువుని దూరం చేసే కుట్ర

### పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 26(ప్రజాజ్యోతి):** అణగారిన వర్గాలకు చదువుని దూరం చేసే కుట్రలో భాగమే గురుకులాలను రద్దు చేయడం అని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బాల,బాలికల 12 ఇంటర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు మూసివేతను విరమించుకోవాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేఖర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ 1985 సంవత్సరం నుండి నేటి వరకు ఇంగ్లీష్ మీడియంలో దళిత విద్యార్థులకు విద్యను బోధిస్తూ ఎన్నో అవకాశాలు అందించడం జరిగిందన్నారు. కానీ నేటి కాంగ్రెస్ హయాంలో 12 సాంఘిక సంక్షేమ బాల, బాలికల గురుకుల కళాశాల ఇంటర్ విద్యను దళిత విద్యార్థులకు దూరం చేయడం దుర్మార్గమన్నారు. ఈ 12 గురుకులాలలో నాలుగు బాలురకు సంబంధించినవి ఎనిమిది బాలికలకు సంబంధించిన గురుకులాలు ఉన్నాయన్నారు. 12 గురుకులాలు మూసివేత వలన ఒక్కో గురుకులంలో 160 మంది చొప్పున విద్యార్థులు దాదాపు 2000 మంది విద్యార్థులు విద్యకు దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 200మంది ఉద్యోగాలు కోల్పోయి నిరుద్యోగులుగా మారే అవకాశం ఉందన్నారు. ఈ విధంగా దళిత విద్యార్థులకు అన్యాయం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరించడం సిగ్గుచేటన్నారు. ఇదేనా దళిత విద్యార్థులు కలలుగన్న తెలంగాణ? విద్యను దూరం చేయడమేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. వెంటనే గురుకులాల్లో ఇంటర్ విద్యార్థులకు సంబంధించిన కళాశాల మూసివేత విరమించుకుని రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో నెలకొన్న మౌలిక సదుపాయాలు, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది నియమించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు సూరం విజయ్, వినయ్, వివేక్, సన్నీ, సాయి, మాతంగి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ మే 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై సమీక్షిస్తూ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల వారీగా పంపించిన రైతు ఆత్మహత్యల జాబితా మరియు ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా వచ్చిన వితంతు పెన్షన్ కుటుంబాల జాబితా ఆధారంగా జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హుల జాబితాను రూపొందించాలన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద లబ్ధి పొందేందుకు సంబంధిత తహసిల్దార్ కి దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని, దరఖాస్తు తో పాటు, ఆధార్ కార్డు, కుటుంబ సభ్యుల ధ్రువ పత్రం, మరణ ధృవీకరణ పత్రం, బ్యాంకు పాసు బుక్ జిరాక్స్, సహజమరణమా లేక ప్రవ ాద వశాత్తు సంభవించిన మరణమా అని తెలిపే అఫిడవిట్, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీ, ఐకెపి ద్వారా ఏ ఏ బి వై, జె బి వైకి సంబంధించి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. తహసిల్దారు ఈ దరఖాస్తు పై విచారణ నిర్వహించిన అనంతరం ఆర్డీవో కు సమర్పించాలని, ఆర్డిఓ జిల్లా రెవెన్యూ అధికారికి, డి ఆర్ ఓ ద్వారా డైరెక్టర్ ఎస్ ఎస్, సెర్ప్ సీఈవోకు ఆన్లైన్ ద్వారా పంపడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలో వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించినట్లు ఆమె తెలిపారు.

# జననీ యాత్రను సద్వినియోగం చేసుకోవాలి

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

### మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి జననీ యాత్ర ప్రారంభం



**నల్గొండ మే 26 (ప్రజా జ్యోతి)** పిల్లలు లేని దంపతులకు అధునాతన సంతాన సౌకర్య పరిష్కారాల కోసం ఓయాసిస్ ఫర్టిలిటీ ఆధ్వర్యంలో నల్లగొండలో జననీ యాత్ర చేపట్టడం అభినందనీయమని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ఆవరణలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఖయ్యూం బేగ్ తో కలిసి జననీ యాత్రను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. పిల్లలు కాని దంపతులు ఆర్.ఎం.పి కలవడం, ఆ తర్వాత మందులు వాడుతున్నారని పేర్కొన్నారు. మనకు ఉన్న సమస్యలు లోపం కాదని, ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని వివరించారు. పిల్లలు పుట్టని దంపతులను బయటి వారితో పాటు కుటుంబ సభ్యులు కూడా వేధిస్తారని, అవమాన పరుస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ దగ్గరికి వెళ్తే లోపాన్ని గుర్తించి నీ కలలను సహకారం చేసుకోవచ్చని సూచించారు. పిల్లలు పుట్టక పోతే విడిపోయిన దంపతులు ఎంతోమంది ఉన్నారని తెలిపారు. అమ్మానాన్నలవ్వాలని ఆశ దిశగా పిల్లలు పుట్టనీ దంపతుల కోసం నల్లగొండలో జననీ యాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. పేదవారికి అతి తక్కువ ఫీజుతో వారి కళలను సహకారం చేయాలని కోరారు. నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ.. పిల్లలు లేని దంపతులు ఎంతో మానసిక వేదనకు గురవుతారని పేర్కొన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఇలాంటి వారికోసం ఓయాసిస్ ఫర్టిలిటీ ఆధ్వర్యంలో జననీ యాత్ర చేపట్టడం హర్షనీయమన్నారు. ఒయాసిస్ ఫర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ సాయి మానస దార్ల మాట్లాడుతూ.. సంతానలేమి అనేది ఒక వైద్యపరమైన అంశం మాత్రమే కాదని పేరిగిపోతున్న జీవనశైలి సంబంధిత ఆందోళన కూడా అని వివరించారు. పీసీఓడీ, తల్లిదండ్రులు కావడంలో జాప్యం, ఒత్తిడి వంటి వాటితో ముడిపడి ఉన్న కేసులు పెరిగిపోతున్న సందర్భంలో సత్వర డయాగ్నసిస్ ఎంతో ముఖ్యమన్నారు. అధునాతన సంతాన సౌకర్య పరిష్కారాలను ప్రతి గుమ్మం వద్దకు తీసుకెళ్లడానికే జననీయాత్ర చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. తల్లిదండ్రులం కావాలని కోరిక ఫలించేలా చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు తెలంగాణ, ఆంధ్రాలోని 13 పట్టణాలలో క్యాంపులు నిర్వహించి 400 జంటలకు ఉచిత ఫర్టిలిటీ స్క్రీనింగ్, సలహాలు అందించడంతో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని వెల్లడించారు.

# పింఛన్ కోసం పడిగాపులే...!

### -చేయూత పెన్షన్ల పంపిణీ జాప్యం...

### - పింఛన్ల కోసం వృద్ధులు, వికలాంగులు పోస్ట్ ఫీస్ చుట్టూ ప్రదక్షిణాలు...

### -పెన్షన్ల పంపిణీలో అక్రమాలు-

### -16 రూపాయలు ఇవ్వని పోస్టల్ సిబ్బంది



**నిడమనూరు,మే 26 (ప్రజాజ్యోతి):** వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న చేయూత పథకం కింద పెన్షన్ల పంపిణీలో జాప్యం జరుగుతోంది. దీంతో వృద్ధులు, వికలాంగులు పోస్టల్ కార్యాలయం చుట్టూ తిరగడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఈనెల 21 నుంచి 28 పింఛన్ల పంపిణీ కోసం షెడ్యూలు విడుదల చేసి, దానికి అనుగుణంగా పోస్టల్ కార్యాలయాలకు నిధులు అందజేస్తుంది... కానీ నిడమనూరు మండలంలో ప్రతినెల గ్రామీణ అభివృద్ధి సంస్థ పేర్కొనే చివరి రెండు రోజుల్లో మాత్రమే పింఛన్ల పంపిణీ జరుగుతుంది. పోస్టల్ అధికారుల నిర్లక్ష్యము, నిధుల విడుదల జాప్యమో కానీ ప్రతినెలా వృద్ధిలు వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు... ఇటీవల పింఛన్ల పంపిణీ పై జిల్లా కలెక్టర్ ఇలాంటి పార్టీ మిర్యాలగూడ లో సమావేశం ఏర్పాటు చేసి సక్రమంగా అందించాలని ఆదేశించిన.. ఈ నెలలో కూడా జాప్యం చేస్తున్నారు... 16 రూపాయలు ఇవ్వడంలో కూడా పోస్టల్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వృద్ధులు వికలాంగులు మిగతా 16 రూపాయలు ఇవ్వమంటే... పింఛన్దారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు... అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించినా... పోస్టల్ అధికారులలో మార్పు రావడం లేదు... అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితమైన వారు, వివిధ కారణాలతో బయోమెట్రిక్ పడని వారికి మాత్రమే పంచాయతీ కార్యదర్శులు వారి బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లు చెల్లించాలని, శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఇతరుల పెన్షన్లను పి ఎస్ ల బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లను డ్రా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడు నెలలకు మించి శాశ్వతంగా వలస వెళ్లినవారు, అలాగే చనిపోయిన వారు ,ఇతర కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆన్ లైన్లో అప్డేట్ చేయాలన్నారు .ప్రత్యేకించి వృద్ధాప్య పెన్షన్లలో చనిపోయిన వారి పేర్లను ఒకటికి రెండుసార్లు పరిశీలించి ఆన్లైన్ లో జాబితా నుండి తొలగించాలని, ఒకవేళ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు ఉంటే స్పష్టంగా పేర్కొనాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 29 వేల పెన్షన్లు శాశ్వతంగా వలస వెళ్లిన వారి జాబితాలో ఉన్నాయని, వాటన్నింటిని గత నెల నుండి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి చనిపోయిన ,వలస వెళ్లిన పేర్లను తొలగించడం, చనిపోయిన వారి స్థానంలో వారి భార్య లేదా భర్తకు పెన్షన్ ఇవ్వడం వంటివి చేసిన తర్వాత ఈ సంఖ్య రెండువేలకు వచ్చిందని కలెక్టర్ తెలిపారు

**-గ్రామాలలో తప్పనిసరిగా మరణ రిజిస్టర్ ఏర్పాటు చేయాలి**

గ్రామాలలో తప్పనిసరిగా మరణ రిజిస్టర్ ను నిర్వహించాలని చెప్పారు. రానున్న మూడు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ,రానున్న సీజన్లో వనమహోత్సవం కింద మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించడంతో పాటు, మొక్కలను పెంచాలని,ఇందుకు సంబంధించి 2025- 26 సంవత్సరానికి గాను కార్యచరణ ప్రణాళిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు టాయిలెట్లను మంజూరు చేయడం జరుగుతుందని,అలాగే ప్రతి ఇంట్లో, ప్రతి ప్రభుత్వ సంస్థలో సోక్ పిట్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు ఈ అవగాహన సదస్సులో చేయూత పెన్షన్ల అర్హత ,నియమ నిబంధనలు ,పెన్షన్ల పంపిణీలో పంచాయతీ కార్యదర్శుల పాటించాల్సిన నియమాలు, ఆథెంటికేషన్, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.

# జర్నలిస్ట్ యూనియన్(143) సభ్యత్వానికి రాజీనామా

**నిడమనూరు,మే 26 (ప్రజాజ్యోతి):** నిడమనూరు, హాలియా, త్రిపురారం,పెద్దవూర మండలాలకు చెందిన పలువురు టీయూడబ్ల్యూజేహెచ్(143) యూనియన్ కు చెందిన పలువురు వివిధ హోదాలలో కొనసాగుతున్న జర్నలిస్టులు పలువురు తమ పదవులకు, తమ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిడమనూర్ టియుడబ్ల్యూ జే హెచ్ (143)కు చెందిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కున్ రెడ్డి బాలకోటి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఒక్కంటి అరుణ్ కుమార్, కోశాధికారి ఉమ్మడి వెంకట్ రెడ్డి, త్రిపురారం మండలానికి చెందిన యూనియన్ సభ్యులు నాటి రమేష్, హాలియా కు చెందిన షేక్ కరీం ఖాన్ ,ఇట్టె కోటి ,కూన్ రెడ్డి రాంరెడ్డి (పెద్దవూర), రమణ నాయుడు (టీవీ9)లు యూనియన్ పదవులకు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. అధేవిధంగా నూతనంగా ఎన్నికైన ప్రచార కార్యదర్శి వనమాల కోటి పదవికి, సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# పొగాకు పంట వైపు రైతుల చూపు..

- సంవత్సరంలో పత్తి, పొగాకు రెండు పంటల సాగు
- ఆరు నెలలకు ఒక పంట చొప్పున పత్తి, పొగాకు పంటల సాగు
- గత సంవత్సరం క్వింటాలు 14 వేలు వరకు పలికిన ధర
- ఈ సంవత్సరం పెరిగిన దిగుబడి తగ్గిన ధరలు
- నాణ్యతను బట్టి క్వింటాలు 8 వేల నుంచి 12 వేల లోపే
- మండలంలో వంద ఎకరాల వరకు పొగాకు సాగు చేస్తున్న రైతులు





**సంస్థాన్ నారాయణపురం, మే 26, (ప్రజాజ్యోతి) :** రైతులు సంవత్సరంలో రెండు పంటలు పండించే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నారు. రైతులు లాభాలను ఆర్జించడానికి పత్తి పంట తర్వాత పొగాకు ఉత్పత్తి వైపు చూపు మరలించారు. ఆరు నెలలకు ఒక పంట చొప్పున పత్తి, పొగాకు పంటలను పండిస్తూ లాభాలను ఆర్జిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని గుజ్జ, సర్వేల్, మల్లారెడ్డిగూడెం, దేవి రెడ్డిగూడెం, చల్మెడ పరిసర గ్రామాలలో పత్తి పంట పూర్తయిన వెంటనే పొగాకు, మొక్కజొన్న పంటలను పండించడానికి ఆసక్తి చూపిస్తున్నారు. పొగాకు కంపెనీల నుంచి మధ్యవర్తులు రైతులను పొగాకు పండించేందుకు ప్రోత్సహిస్తుండడంతో రెండో పంటగా పొగాకును పండిస్తున్నారు. గత సంవత్సరం పొగాకు దిగుబడి తక్కువగా ఉండడంతో క్వింటాలుకు 13 నుంచి 14 వేల వరకు ధర లభించింది. దీనితో పొగాకు పండించిన రైతులకు ఎకరాకు 50 నుంచి 60 వేల వరకు లాభాలు గడించారు. ఈ సంవత్సరం మరికొంతమంది రైతులు పొగాకు పంట వైపు మొగ్గు చూపారు. ఈ పంట రాష్ట్రంలోని పలు జిల్లాలలో రైతులు పండిస్తూ ఉండడంతో ఈ సంవత్సరం దిగుబడి పెరిగి ధరలు తగ్గినట్లుగా రైతులు వాపోతున్నారు. ఈ సంవత్సరం 8 నుంచి 12 వేల లోపే క్వింటాలు పొగాకు ధర వచ్చే అవకాశం ఉందని రైతులు వివరిస్తున్నారు.


**నీటి సౌకర్యం ఉన్న రైతులే..**

పొగాకు పంట పండించాలంటే రైతులకు నీరు, డ్రిప్పు సౌకర్యం ఉండాల్సి ఉంటుంది. పత్తి పంటలు రోహిణి కార్తి నుంచి (మే నెల) వేస్తుంటారు. ఆరు నెలలలో పత్తి పంటను పూర్తిగా రైతులు ఏరుకొని పూర్తి చేస్తారు. వెంటనే పత్తి పంటను తొలగించి రెండో పంటగా పొగాకును నవంబర్ చివరి మాసం నుంచి డిసెంబర్, జనవరి వరకు నాట్లు వేస్తారు. నీటి సౌకర్యం ఉండడంతో పంటలకు ఎరువులు, కలుపు మొక్కలు నివారణ, ఆకు ముడత రోగాల వంటి వాటి నుంచి రైతులు పొగాకు పంటలను కాపాడుకోవాల్సి ఉంటుంది. పత్తి పంటకు పెట్టిన విధంగానే పెట్టుబడులను ఎరువులు, కూలీలతో పాటు రైతులు నిత్యం పనిచేయాల్సి ఉంటుంది. ఎకరా పొగాకు పంటకు ఎరువులు, నారు, కూలీలతో కలిపి 50 నుంచి 60 వేల వరకు రైతులు ఖర్చులు పెడుతున్నారు. మంచి దిగుబడి వస్తే ఎకరాకు 10 నుంచి 13 క్వింటాళ్ల వరకు పొగాకు దిగుబడి వస్తున్నట్లుగా రైతులు వివరిస్తున్నారు. పంటవేసిన మూడు నెలల వయసు నుంచి పొగాకు మొక్కలు ఏపుగా పెరుగుతాయి. మొక్కలు మూడు నెలల వయసు నుంచి వాటి ఆకులు ముదురు రంగులోకి మారుతుంటాయి. ముదురు రంగు ఏర్పడిన ఆకులను తెంపి తోరణాలుగా కట్టి గాలికి ఆరబెడతారు. ఇలా 20 రోజులు నుంచి నెల రోజులకు ఒకసారి ఆకులన్నింటినీ రెండు మూడు దఫాలుగా తెంపి ఆరబెడతారు. పూర్తిగా ఆరిన తర్వాత కొనుగోలుదారులు వచ్చి పంట దిగుబడులను నాణ్యతను పరిశీలిస్తారు. అనంతరం వాటిని బేళ్ళు గా తయారు చేసి రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తారు.

**కంపెనీ నుంచే పొగాకు విత్తనాలు సరఫరా**

పొగాకు పండించే రైతులతో ముందుగా పొగాకు కొనుగోలు చేసే కంపెనీల మధ్యవర్తులు పంటల ఒప్పందాలు చేసుకుంటారు. కంపెనీల వారే నాణ్యమైన విత్తనాలను తెచ్చి ఒక రైతు వద్ద పొగాకు నారును పెంచుతారు. రైతులకు ఎకరం భూమిలో నాటు వేసే నారుకు రైతు వద్ద ఐదు వేల చొప్పున తీసుకుంటారు. పంట దిగుబడి వచ్చిన తర్వాత నాణ్యతలను బట్టి ధర చెల్లించి పొగాకును కొనుగోలు చేస్తారు. రైతులు సంవత్సరానికి రెండు పంటలు వేసి సంపాదించుకునే అవకాశం పత్తి, పొగాకు, మొక్కజొన్న వంటి వ్యాపార పంటల ద్వారా లభిస్తుండడంతో రైతులు కొంత ఆశావాహ దృష్టితో సాగు చేస్తున్నారు.

**రెండు ఎకరాలు సాగు చేశా..**
**రైతు పూర్ణచంద్రరావు**



సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి చెందిన రైతు రంగిశెట్టి పూర్ణచంద్రరావు ఈ సంవత్సరం రెండు ఎకరాల వరకు పొగాకు సాగును చేపట్టినట్లు తెలిపారు. తనకు మూడు ఎకరాల భూమి ఉందని, అందులో రెండు ఎకరాలలో పత్తి పంట తరువాత పొగాకును రెండో పంటగా సాగు చేశానన్నారు. గత సంవత్సరం కొందరు రైతులు లాభాలు ఆర్జించడంతో తాను ఈ సంవత్సరం పొగాకును పండించానన్నారు. ఆకులను తెంపి ఆరబెట్టామని కంపెనీ నుంచి మధ్యవర్తులు రెండు మూడు రోజుల్లో వచ్చి కొనుగోలు చేస్తామని చెప్పినట్లు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధికమంది రైతులు పొగాకు సాగును చేపట్టడంతో దిగుబడులు పెరిగాయన్నారు. దీనితో గత సంవత్సరం కంటే తక్కువ వచ్చే అవకాశం ఉందన్నారు. రెండు మూడు రోజుల్లో కంపెనీ నుంచి మధ్యవర్తులు వచ్చి కొనుగోలు చేస్తామని చెప్పినట్లు పూర్ణచంద్రరావు వివరించారు. క్వింటాలు ధర 14 వేల వరకు ఉంటే రైతులకు పొగాకు పంట లాభసాటి గానే ఉంటుందని తెలిపారు.

# ప్రభుత్వ బడులు నిలబడాలి...చదువుల్లో అంతరాలు పోవాలి

-తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు అలుగుబెల్లి నర్సిరెడ్డి




**హుజూర్ నగర్ మే 26 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ బడులు నిలబడాలి, చదువుల్లో అంతరాలు పోవాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ప్రభుత్వ బడులు బలోపేతం కావాలనే ఉద్దేశంతో తెలంగాణ పౌర స్పందన వేదిక ప్రచార జాత సోమవారం పట్టణానికి చేరుకుంది. ఈ ప్రచార జాతను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ చదువుల్లో మార్పు రావాలని, ఉన్నవారు, లేనివారు పిల్లలైనా ఒకే బడిలో చదువు కోవాలనే లక్ష్యంతో తెలంగాణ పౌర స్పందన పనిచేస్తుందని, బడి ఈడు పిల్లల సంఖ్య ఆధారంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కొత్త బడులు ప్రారంభించాలని, ఇతర ఆవాసాల నుండి బడికి రావలసిన విద్యార్థుల కొరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటు చేయాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడు, తరగతికి ఒక గది మరియు ప్రతి పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాలని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతుల ఏర్పాటుకు కేంద్రం 5 వేల కోట్లు ప్రత్యేక గ్రాంట్ ఇవ్వాలని సూచించారు. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల విద్య తీవ్ర సంక్షోభంలో ఉన్నదని సమూలమైన మార్పు లతో తగు చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వ బడులు నిలబడతాయన్నారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఏ మంగ, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగమణి, జిల్లా అధ్యక్షులు ఆర్ ధనమూర్తి, డివిజన్ కార్యదర్శి వెంకటరెడ్డి, డివైఎఫ్ఐ డివిజన్ మాజీ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, గెజిటెడ్ హెడ్మాస్టర్ మామిడి వెంకటేశ్వర్లు టీఎస్ యుటిఎఫ్ హుజూర్నగర్, మఠంపల్లి మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.




# సేంద్రియ ఎరువులతో రైతులకు మేలు

-మండల వ్యవసాయ అధికారి సరిత




**హాలియా, మే27(ప్రజా జ్యోతి) :** సేంద్రియ ఎరువులను వినియోగించడం ద్వారా భూసారం కాపాడడంతో పాటు రైతులకు ఎన్నో రకాల మేలు చేకూరుస్తుందని అనుముల మండలం వ్యవసాయ అధికారి సరిత అన్నారు. సోమవారం అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని రైతు వేదికలో మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో కిసాన్ సంగోష్టి ప్రధానమంత్రి ప్రణామం లో భాగంగా రైతులకు సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయనిక ఎరువులు వాడడం వలన ప్రతి ఏటా భూసారం తగ్గిపోతుంధని రాబోయే రెండు మూడు తరాల్లో వ్యవసాయానికి ఉపయోగపడే భూమి ఎక్కడ లేకుండా పోతుందని అప్పుడు తిండి గింజలు దొరకడం కష్టతరం అవుతుందని తెలిపారు. భూసారాన్ని పరిరక్షించుకోవాలంటే కృత్రిమ ఎరువుల వాడకాన్ని దశలవారీగా పూర్తిగా తగ్గించుకోవాలన్నారు. మన పూర్వీకులు ఆచరించిన సాంప్రదాయ సేంద్రియ ఎరువులను వాడితే భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు పంట దిగుబడి సైతం ఊహించని రీతిలో పెరుగుతుందని అన్నారు. సేంద్రియ ఎరువులు వాడకంతో పండించిన పంట ఉత్పత్తులను తినడం వల్లనే ఈ అనారోగ్యాలు వస్తున్నాయని అన్నారు. సేంద్రియ ఎరువులను పూర్తిగా పశువుల పేడ, చెరువుల లభించే నల్లమట్టి, నట్టలతో తయారు చేసిన కంపోస్ట్ ను వాడాలని సూచించారు. ప్రతి రైతు ఫార్మర్ రిజిస్టర్ చేయించుకుని రైతు గుర్తింపు కార్డు పొందాలని దీనికిగాను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించి మోసపోకూడదని, లైసెన్స్ డీలర్ల వద్దనే పత్తి విత్తనాలు విక్రయించాలని తెలిపారు. విత్తనాలు విక్రయించిన తర్వాత సీజన్ పూర్తి అయ్యేవరకు అట్టి బిల్లులు జాగ్రత్తగా భద్రపరచాలని అన్నారు. కార్యక్రమంలో మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్, రామారావు, బ్రహ్మానందరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘుపతి రెడ్డి, కోటిరెడ్డి, భాస్కర్ రెడ్డి, కొండల్, కట్టే సైదులు, ముత్యాలు, ఆవుల రామయ్య, చందా గోవిందు, మట్టారెడ్డి, రాజేష్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

# ములకలపల్లి కుమారి సిపిఎం పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు




**మునగాల మే 26 (ప్రజా జ్యోతి): –** ములకలపల్లి కుమారి సిపిఎం పార్టీకి చేసిన సేవలు మరువలేనివని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములకలపల్లి రాములు పార్టీ నాయకుడిగా ఎరగడంలో కుమారి పాత్ర మరువలేనిది అన్నారు. పార్టీ నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా తన భర్త రాములు ఎన్నికై ప్రజా సేవలో ఉన్నప్పుడు ఆమె ఎంతో ఓపికగా ఉంటూ అన్ని విధాలుగా ఆయనకు సహకరించిందన్నారు. ఇంటికి వచ్చే నాయకులకు, కార్యకర్తలను ఆప్యాయతగా పలకరిస్తూ వారికి భోజనాలు పెట్టే వారన్నారు. చనిపోయేంతవరకు పార్టీ సభ్యురాలుగా కొనసాగారని, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘాలకు సహాయ సహకారాలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ జంపాల స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆరే రామకృష్ణారెడ్డి, సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వానాకాలం పండించే పంటల సాగు కు తీసుకోవాల్సిన రక్షణ అవగాహన కార్యక్రమం.

**మునగాల మే 26 (ప్రజా జ్యోతి): –** నేడు రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్) లో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులు వానాకాలం పండించే అన్ని రకాల పంటల సాగుకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు పై అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్నట్లు మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగరాజు తెలిపారు. అవగాహన కార్యక్రమానికి మండలంలోని ఆసక్తి గల రైతులు హాజరుకావాలని అన్నారు.

## వైభవంగా శ్రీ సావిత్రి బంగారు మైసమ్మ తల్లి జాతర



**నిడమనూరు ,మే26(ప్రజాజ్యోతి):** మండలంలోని లోక్యాతండలో గిరిజనుల ఆరాధ్యంగా కొలుచుకునే శ్రీశ్రీశ్రీ సావిత్రి బంగారు మైసమ్మ తల్లి జాతర వేడుకను తండావాసులు సోమవారం వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కొత్త కుండాల్లో బోనాలు వండి అమ్మవారికి నేవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి లోక్యా తండాలో పర్యటించి శ్రీ సావిత్రి బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజాలు చేశారు. గ్రామస్తులు, ఆలయ నిర్వహకులు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి ,గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు

## టీయూడబ్ల్యూజే(హెచ్-143) మిర్యాలగూడ నియోజకవర్గ నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్ష,కార్యదర్శులుగా జంగా లక్ష్మణ్,కోయ సునీల్**





**మిర్యాలగూడ, మే 26,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం జరిగిన సమావేశంలో టి యు డబ్ల్యూ జే (హెచ్ –143) జిల్లా అధ్యక్షుడు గుండెగోని జయశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన నియోజకవర్గం, పట్టణ, మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ కమిటీగౌరవ అధ్యక్షులుగా వల్లాల వేణు (ఈటీవీభారత్), లీగల్ అడ్వైజర్లుగా బి. వేణుగోపాల్ రావు (ఈనాడు–లీగల్), జె. శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి–లీగల్),అధ్యక్షుడి గా జంగా లక్ష్మణ్ యాదవ్ (వార్త), ఉపాధ్యక్షులు గా దైద రవిందర్ (సూర్య దిశ), కుంచం వెంకట్ (టి న్యూస్), ఎం. రామానుజాచారి (నమస్తే తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా కోయ సునీల్ (ఆర్ –టివి), సహాయ కార్యదర్శులుగా మంద లక్ష్మణ్,కాట్రాజ్ అశోక్ (స్వతంత్ర టీవీ), దైద వెంకటేశ్వర్లు (ప్రజాలహరి), బొంగర్ల సైదులు (మన సాక్షి), కోశాధికారిగా ఎం. రామకృష్ణ (వి 6న్యూస్), కార్యవర్గ సభ్యులుగా కొలిపాక నాగేందర్ (దిశ), పుట్టల నగేష్, జెర్రిపోతుల ప్రసాద్, కందుకూరి సుదర్శన్, చిట్యాల సురేందర్, ములుకూరి వినయ్, దైద నాగరాజు (గని), శీలం వినయ్ (మన సాక్షి) తదితరులు ఎన్నికయ్యారు.

**మిర్యాలగూడ టౌన్ మండల కమిటీ : –**

గౌరవ అధ్యక్షులుగా ఎం ఎన్.రెడ్డి (సీనియర్ జర్నలిస్టు), అధ్యక్షునిగా ధనావత్ రమేష్ నాయక్ (స్టూడియో ఎన్), ఉపాధ్యక్షులుగా కందుకూరి సుదర్శన్ , ఎస్ డి. రోషన్ (ఆర్గాన్ న్యూస్), ప్రధాన కార్యదర్శిగా నడ్డి. శివకృష్ణ (వి 3 న్యూస్), సహాయ కార్యదర్శులుగా పరకాల సురేష్, ఇండ్ల గణేష్ (లోకల్ కేబుల్), కోశాధికారిగా కడియం కరుణాకర్, కార్యవర్గ సభ్యులుగా తిరందాసు విష్ణు, పగడాల నగేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు జర్నలిస్టులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# నెల రోజుల్లో రైతులకు సాగునీరు అందిస్తాం

**- 500 కోట్లతో మూడు కాలువలకు అభివృద్ధి పనులు**

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**- పిలయపల్లి కాలువ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం**







**భూదాన్ పోచంపల్లి, మే 26 (ప్రజాజ్యోతి)** పిలయపల్లి కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేసి నెల రోజుల్లో రైతులకు సాగునీరు అందిస్తామని అప్పటివరకు రైతులు సహకరించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. సోమవారం రోజున భూదాన్ పోచంపల్లి మండలంలోని పిలయపల్లి కాలువ పనులను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పిలయపల్లి, జగత్ పల్లి, పెద్దగూడెం, నారాయణ గిరి పరిసర ప్రాంతాల్లో మూసి కాలువ చుట్టూ కలియతిరిగి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మూడు కెనాల్ సంబంధించి బునాది గాని ఫిలాయిపల్లి ధర్మారెడ్డి పల్లి కాలువకు 500 కోట్లు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. రైతన్నల నేస్తం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని అన్నారు. రైతుల సహకారంతో మొదటి విడత నెల రోజుల్లోనే కెనాల్ ను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. పోచంపల్లి మండలం నుండి 66 కిలోమీటర్లు ఈ కెనాల్ పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అధికారులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి సామ మధుసూదన్ రెడ్డి తడక వెంకటేష్ మర్రి నరసింహారెడ్డి కొట్టం కరుణాకర్ రెడ్డి గోరంటి శ్రీనివాస్ రెడ్డి ఫకీరు నర్సిరెడ్డి ఉప్పునుతుల వెంకటేశ్ యాదవ్ పడాల సతీష్ చారి తోట శ్రీనివాస్ దాసరి నరసింహ గునిగంటి వెంకటేష్ కుక్క కుమార్ కాంగ్రెస్ నాయకులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవినీతి సొసైటీ చైర్మన్ ని తొలగించాలి

**చైర్మన్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి**

**సొసైటీ కార్యాలయం ముందు రైతుల ధర్నా**



**గరిడేపల్లి,మే 27(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లు మండలం లోని రాయినిగూడెం పిఏసీఎస్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ సోమవారం సంఘం పరిధిలోని రైతులు అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ చేస్తున్న అవినీతిని ప్రశ్నిస్తూ కితవారిగూడెంలోని సంఘం కార్యాలయం ఎదుట రైతులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో అభివృద్ధిలో రాయగూడెం సంఘం రెండవ స్థానంలో ఉందని అలాంటి లాభాల్లో ఉన్న సంఘాన్ని చైర్మన్ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలతో నేడు నష్టాలపాలైందని వారు ఆరోపించారు. రాయినిగూడెం సొసైటీ ఉప విభాగమైన వెలిదండ సొసైటీలో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి 6లక్షల 65వేల రూపాయలు డ్రా చేశారని అఖిలపక్ష ఆధ్వర్యంలో రైతులు ఆరోపించారు. కేవలం 70000 తో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి చేతులు దులిపేసుకున్నారని మిగిలిన పాత గోడకి రంగులు వేసి వాటికి కూడా బిల్లులు డ్రా చేశారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్న చైర్మన్ ని వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై సంఘం సీఈవో కనకయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించాలని చైర్మన్ పై విచారణ పూర్తి చేసి పై అధికారులకు నివేదిక సమర్పించడం జరిగింది అని తెలిపారు. రైతులు ధర్నా చేసిన విషయాన్ని పై అధికారుల దృష్టి తీసుకుపోతున్న ఆయన హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య,వివిధ పార్టీల నాయకులు,పలువురు రైతులు పెండం వీరస్వామి, మేకల కనకారావు,బాలకృష్ణ, రాపోలు నవీన్,కామల్ల నవీన్, గడ్డం అనిల్,మా శెట్టి అంజయ్య,బాదే నరసయ్య, గుంటి వెంకటేశ్వర్లు,గండు మల్లయ్య,కామల్ల ఆంథోని, ప్రసాద్,అంజయ్య,రవి, సోమయ్య,జానయ్య, రాజాలు,శ్రీను,ప్రసాద్,బిక్షం, బాలరాజు,వీరాంజనేయులు, రవి,రాంబాబు,శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వైశాఖి మాసం 5 వ సోమవారం

**సూర్యాపేట టౌన్,మే 26(ప్రజాజ్యోతి):** పవిత్రమైన వైశాఖ మాసం లో స్థానిక విశ్వనాథ స్వామి ఉదయం 6 గంటల నుండి స్వామి వారికి , అభిషేకము అష్టోత్తర హారతి పూజలు మధ్యాహ్నం గంటల వరకు నిర్వహించబడును కార్యనిర్వాహక అధికారి యం పి లక్ష్మణరావు,ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ తెలిపారు. సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు శంభో శంకర మహాదేవా అంటూ అభిషేకం పూజలో పాల్గొన్నారు. ఆలయానికి ప్రతి రోజు భక్తులు వచ్చి పూజలలో పాల్గొన్నారని ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ అన్నారు. అతిపురాతనమైన,మహిమాన్వితమైన శివాలయ దర్శనంతో భక్త కోటికి సర్వం శుభం లాభం కలుగుతుందని,మహా ఆశీస్సులు లభిస్తాయి అభిషేకాల అనంతరం స్వామి వారికి పూలమాలలతో అలంకరణ చేశారు. ఈ పూజలో ఆలయ సహాయ అర్చకులు సాగర శర్మ పాల్గొన్నారు.



# ప్రజావాణి లో 79 ధరఖాస్తులు

### తెలంగాణఅవతరణ దినోత్సవంకి ఏర్పాట్లు చేయాలి
### మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించాలి
### వనమహెూత్సవంకి శాఖల వారీగా
### ప్రణాళికలు సిద్ధం చేయాలి
### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట కలెక్టరేట్,మే 26(ప్రజాజ్యోతి):**తెలంగాణ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు శాఖల వారీగా ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన సమాధానం తెలపాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం సూచనలు అనుసరించి జిల్లా స్థాయి కమిటీ సమావేశాలని అధికారులు నిర్వహించాలని సూచించారు. మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి రోజు వారీగా,వారం వారీగా,పక్షం రోజుల వారీగా నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకి కలెక్టర్ ఆదేశించారు. వర్షకాలం వస్తున్నందున స్వచ్ఛదనం -పచ్చదనం లో భాగంగా పంచాయతీ అధికారులు అలాగే గ్రామీణ అభివృద్ధి అధికారులు సమన్వయం చేసుకుంటూ వనమహెూత్సవంలో మొక్కలు నాటెందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య లకి సంబంధించి 41 ధరఖాస్తులు జిల్లా సంక్షేమ అధికారికి 5 ధరఖాస్తులు,మున్సిపల్ కమిషనర్లకి 5 దరఖాస్తులు,ఎంపిడిఓ లకి 4 మిగిలిన 24 అర్జీలు వివిధ శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 79 ధరఖాస్తులు వచ్చాయని ఆర్జిలను సంబంధిత అధికారులకి పరిష్కరించుట కొరకు పంపటం జరిగిందని ఈ సందర్బంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ వివి అప్పారావు,డి డబ్ల్యూ ఓ నరసింహారావు,సిపిఓ కిషన్, డి ఈ ఓ ఆశోక్,సంక్షేమ అధికారులు శంకర్, దయానంద రాణి,శ్రీనివాస్ నాయక్, జగదీశ్వర్ రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపారీటిడెంట్లు శ్రీనివాసరాజు, శ్రీలత రెడ్డి, వినోద్ కుమార్,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యలను న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేయాలి

### 235 లైసెన్స్ సర్వేయర్లకి కిట్ పంపిణి
### సేవా దృక్పధం తో విధులు నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట కలెక్టరేట్,మే 26(ప్రజాజ్యోతి):**సేవా దృక్పధం తో లైసెన్స్ సర్వేయర్లు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లైసెన్స్ సర్వేయర్ శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న భూముల సర్వే నిజాం కాలం నాటిదని ఆ సర్వే సహాయంతో లైసెన్స్ సర్వేయర్లు అప్డేట్ చేసుకుంటూ కచ్చితమైన మ్యాప్ ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం ఏంతో ప్రతిష్టత్మాకంగా భూ భారతి చట్టం రూపొందించటం జరిగిందని చట్టం అమలులో భాగంగా రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు భూముల మ్యాప్ పాస్ బుక్ లో ప్రింట్ ఇవ్వటానికి భూములను సర్వే చేయుటకు లైసెన్స్ సర్వేయర్ల నుండి దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా స్వీకరించటం జరిగిందని జిల్లాలో మొదటి విడత కింద 235 మంది అభ్యర్థులకి మే 26 నుండి జూలై 26 వరకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు అందరు యువత కాబట్టి చురుకుగా పనిచేస్తూ భూ సమస్యలని న్యాయబద్ధంగా పరిష్కరిస్తూ రైతులపట్ల మంచి ప్రవర్తనతో మెలగాలని కలెక్టర్ సూచించారు. నిత్య జీవితంలో ఎన్ని మార్పులు, సాంకేతిక మార్పులు, కంప్యూటర్స్, ఇతర సాఫ్ట్ వేర్ టెక్నాలజీలు రోజు రోజుకు కోత్తగా వస్తున్నాయని, టెక్నాలజీ పెరుగుతున్నదని, ఎన్ని మార్పులు జరిగినా కూడా ఈ భూముల విషయంలో మాత్రం సహజంగానే అలాగే ఉన్నామని, రైతులు ఈ భూముల వ్యవసాయం చేస్తేనే మనమంతా సుఖ-సంతోషములతో బ్రతుకుచున్నామని, అందుకే ఈ భూములను ఎప్పటికప్పుడు పర్యవీక్షిస్తూ,ఎలాంటి గెట్టు తగాదాలు లేకుండా ఉడెందుకు గాను,హద్దులను కాపాడేందుకు గాను, సర్వేయర్ ల కొరత తీరెందుటకై రాష్ట్ర ప్రభుత్వము "భూ భారతి" స్కీం ప్రారంభించిందని తెలిపారు. ఈ స్కీం ద్వారా భూములు, లావా-దేవిలు, జరిగినప్పుడు సర్వే చేసి హద్దులను నక్షాల్లో పొందుపరిచిన తర్వాత రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, దీనివలన తగాదాలకు చోటు ఉండదని కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువకులు శ్రద్ధగా ఈ ట్రైనింగ్ పూర్తి చేసి రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాకు 235 మందికి ట్రైనింగ్ ఇచ్చి, ఎగ్జామ్ పెట్టి పాస్ అయిన వారికి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తదుపరి థియరి ప్లాట్టింగ్, నోట్ బుక్స్, కాల్క్యులేటర్, వృత్తలేఖిని, పెన్నులతో కూడిన కిట్టును కలెక్టర్ అభ్యర్థులకి పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో ఎడి ఎస్ ఎల్ ఆర్ శ్రీనివాసరెడ్డి,డి ప్యూటీ ఇన్స్ పెక్టర్ చంద్రశేఖర్, ప్రకాష్, సర్వేయర్లు శ్రీనివాస్, శ్యామ్, సమీర్, అలెన్ జోసెస్,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన 22 ఆరోగ్య ఉప కేంద్రాలకు తక్షణమే స్థలాలను కేటాయించాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ మే 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా జిల్లాకు మంజూరైన 22 ఆరోగ్య ఉప కేంద్రాలకు తక్షణమే స్థలాలను కేటాయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జాతీయ ఆరోగ్య మిషన్ కింద నూతనంగా మంజూరైన 22 ఆరోగ్య ఉప కేంద్రాలు, గతంలో మంజూరై పనులు మొదలుపెట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రుల పురోగతి పై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వారం రోజుల్లో 22 నూతన సబ్ సెంటర్ లకు స్థలాలను గుర్తించి కేటాయించాలని, ఇందుకు తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. గతంలో జిల్లాకు జాతీయ ఆరోగ్య మిషన్ కింద 164 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, ఆసుపత్రులు మంజూరు కాగా, వాటిలో 143 భవనాల నిర్మాణాలు ప్రారంభమై వివిధ స్థాయిలలో ఉన్నాయి. నిర్మాణంలో ఉన్న భవనాలన్నింటిని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు ఇంకా పనులు మొదలుపెట్టని 21 భవనాలకు పనులు తక్షణమే ప్రారంభించాలని చెప్పారు. దీంతోపాటు, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, ఆసుపత్రులను త్వరితగతిన ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్, సూపరింటెండెంట్ ఇంజనీర్ రామచంద్రారెడ్డి, ఉప వైద్య ఆరోగ్య అధికారులు, టి ఎస్ ఎం ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు, డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఫణిగిరిలో బడిబాట కార్యక్రమం



**నాగారం మే 26 ప్రజా జ్యోతి.** నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో సోమవారం నాడు బడిబాట కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా హై స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన అన్నారు, అనంతరం కరపత్రాలు పంచుతూ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలకు దీటుగా విశాలమైన తరగతి గదులు, యువ ఉపాధ్యాయులతో విద్యా బోధన అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, మస్కూల్, మల్లయ్య, యాకయ్య, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి, యాట భాస్కర్, సురేష్, జలాల్, సోమయ్య, శోభారాణి పాఠశాల కమిటీ తదితరులు పాల్గొన్నారు

## టీజేఎఫ్ రజతోత్సవ సభలను విజయవంతం చేద్దాం

### -గుండగోని జయశంకర్ గౌడ్



**మిర్యాలగూడ, మే 26,( ప్రజాజ్యోతి ):** ఈనెల 31న హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహించనున్న టీజేఎఫ్ రజతోత్సవ సభలను విజయవంతం చేద్దామని టీయూడబ్ల్యూజే (హెచ్-143) జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో యూనియన్ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ సంస్థగా టీజేఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. టీయూడబ్ల్యూజే (హెచ్-143) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అన్నెబోయిన మట్టయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ సార్ నేతృత్వంలో ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం అన్నిరాజకీయ పార్టీల నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి బలమైన ఉద్యమాన్ని నిర్మించి, గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాలు కొనసాగించిందన్నారు. నాటి పోరాట ఘట్టాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయని వివరించారు. జల విహార్ లో నిర్వహించనున్న జర్నలిస్టుల జాతరకు అధిక సంఖ్యలో జర్నలిస్టులు తరలివచ్చి రజతోత్సవ సభలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం టీజేఎఫ్ రజతోత్సవ మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. సమావేశం లో టీయూడబ్ల్యూజే (హెచ్-143) మిర్యాలగూడ నియోజకవర్గ కమిటీ, మిర్యాలగూడ పట్టణం%డ%మండల కమిటీ నూతన కార్యవర్గాలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (హెచ్-143) జిల్లా ప్రధాన కార్యదర్శి శేషరాజుపల్లి వీరస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి దండ భాస్కర్, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి మల్లె నాగిరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు విరగని లక్ష్మీనారాయణ, బొంగరాల మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 20 ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తున్న తనకు పట్టణ అధ్యక్షుడిగా కేటాయించాలి

### ఎమ్మెల్యేకు వినతి చేసిన తాజా మాజీ కౌన్సిలర్ కొమ్ము శీను



**మిర్యాలగూడ, మే 26,( ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడ గా ఎస్సీలకు కేటాయిం చాలని 35 వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొమ్ము శ్రీనివాస్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ అభివృద్ధి కోసం నిరంతరం తాను పాటుపడు తున్నానని ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ గత 20 సంవత్సరాలుగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా పనిచేస్తూన్న తనకు పార్టీ పట్టణ అధ్యక్ష పదవి కేటాయిం చాలని కోరారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్నానని అన్నారు.

# ఆ లేడీ.. భలే కిలాడి..!

## మకాం మారుస్తూ సెల్ ఫోన్ ల చోరీ

## డాక్టర్,ఐఏఎస్, పోలీస్ అధికారి

## కూతురునంటూ మగవారిపై వలపు వల

## అందినకాడికి దోపిడి..!

## రాష్ట్రంలో పలు స్టేషన్లలో కేసులు నమోదు

## కిలాడి ఆట కట్టించిన ఖాకీలు



**మిర్యాలగూడ, మే 26,( ప్రజాజ్యోతి ):** ఆ లేడి మహా కిలాడి... పుట్టింది గిరిజన తండా అయినా మనుషులను మాటలతో మాయ చేయటం... పురుషులకు వలపు వలవేసి దోచేయటం... తరచూ మకాం మారుస్తూ స్నేహంగా నటిస్తూ విలువైన సెల్ ఫోన్ లు కొట్టేయడం మరోచోటికి మకాం మారటం నిత్య కృత్యాలుగా మారాయి.. రాష్ట్రంలో హైదరాబాద్ నల్గొండ సహా అనేక చోట్ల కేసులు నమోదైన... తన బుద్ధి మార్చుకోకుండా తిరిగి అలాంటి పనే చేస్తూన్న మాయదారి లేడి ఆట కట్టించారు మిర్యాలగూడ పోలీసులు. మిర్యాలగూడ మండలం లావుడి తండాకు చెందిన సరిత అలియాస్ డాక్టర్ ప్రత్యూష ఐ ఏ ఎస్ ను మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ చేశారు. సదరు మహిళ పట్టణంలోని బోటింగ్ పార్క్, హౌసింగ్ బోర్డ్, రెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో అద్దె ఇంట్లో ఉంటూ సమీప మహిళలతో పరిచయం పెంచుకొని అదును చూసి వారి సెల్ ఫోన్లు కొట్టేయడంతో బాధితుల ఫిర్యాదు పై సరితను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆమె వద్ద ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు సిఐ మోతిరామ్ తెలిపారు. కాగా విచారణలో కిలాడీ లేడీ గురించి విస్తూ పోయే నిజాలు బయటపడినట్లు విశ్వసనీయ సమాచారం. సరితపై మలక్ పేట, చైతన్యపురి, ఉప్పల్, నల్గొండ, నార్కట్పల్లి లలో పలికేసులు నమోదైనట్లు సమాచారం. తాను పోలీస్ అధికారి కూతురు నంటు ఏడాది క్రితం ఓ వైద్యున్ని బ్లాక్ మెయిల్ చేసి ఐదు లక్షలు వసూలు చేసినట్లు సమాచారం. మూడు రోజుల క్రితం 100 కాల్ ద్వారా వనస్థలిపురం పోలీసులను సరిత ముప్పు తిప్పలు పెట్టినట్లు, డీఎస్పీ సతీమణి అంటూ ఖాకీ లకు దమ్కీ ఇచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానంటూ యువకుడిని బెదిరించినట్లుగా కూడా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఎట్టకేలకు మిర్యాలగూడ పోలీసులు కిలాడీ లేడీ ఆట కట్టించి కటకటాల వెనక్కినెట్టారు.

# గుర్తింపు లేకున్న ఇంటర్మీడియట్ అడ్మిషన్లు తీసుకుంటున్న కాలేజీలు

## విద్యార్థులను మోసం చేస్తున్న యాజమాన్యాలపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలి

### - బిసి నేత లింగంగౌడ్



**మిర్యాలగూడ, మే 26,( ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ కళాశాలలకు గుర్తింపు లేకున్న విద్యార్థులకు మాయ మాటలతో మోసం చేస్తూ విద్యార్థులను జాయిన్ చేసుకొని మోసం చేస్తున్నాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం స్థానికంగా మాట్లాడుతూ రాష్ట్రంలోనీ పలు ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఇంటర్ బోర్డ్ నుండి అనుమతులు రాక ముందే అడ్మిషన్లు తీసుకుంటు చివరకు విద్యార్థులను మోసం చేస్తున్నాయని పేర్కొన్నారు. అఫిలియేషన్ లేకుండా అడ్మిషన్లు తీసుకునే కాలేజీ యాజమాన్యాలపై పీడీయాక్ట్ కేసులు నమోదు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య కి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు.

# ఆర్డీవో ,ఎంఆర్ఓ ,లకు ఎస్సీ కాలనీవాసుల వినతిపత్రం



**కోదాడ టౌన్, మే 26 ( ప్రజా జ్యోతి):** మున్సిపల్ పరిధిలోని స్థానిక తమ్మర బండ పాలెం ఎస్సీ కాలనీవాసులు సోమవారం కోదాడ ఆర్డిఓ ఎమ్మార్వోలకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఎస్సీ కాలనీవాసులు మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం నాటి ప్రభుత్వం తమ్మర గ్రామదళితుల కోసం రెవిన్యూ సర్వేనెంబర్ 446/అ2/3 లో 9 ఎకరాల 24 గంటల భూమిని ఇళ్ల స్థలాలకు ఇళ్లు నిర్మించేందుకు కొనుగోలు చేసిందని తెలిపారు అట్టి భూమిలో ఏడెకరాల చిల్లర భూమిలో ఇళ్లను నిర్మించి ఇళ్ల ప్లాట్లు ఇవ్వటం జరిగిందని దానిలో కొంత భూమి మిగలడంతో నాటి నుండి నేటి వరకు ఎస్సీ కాలనీ వాసులు పెంటదిబ్బలకు బహిర్ భూమికి గత 20 సంవత్సరాల నుండి వాడుకుంటున్నారని కాల క్రమంలో ప్రస్తుతం భూములకు ధరలు రావడంతో కనగాల కొండయ్య వారసులు వెంకటేశ్వరరావు కుమారులు కనగాల కొండయ్య, కనగాల పూర్ణయ్య అట్టి భూమిపై కన్ను వేసి కబ్జా చేసేందుకు ఆలోచనతో గ్రామములోని వ్యక్తులను భూమి పైకి వచ్చి ఎస్సీ కాలనీ వాసులపై దౌర్జన్యం చేసి ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేశారని తెలిపారు అట్టి భూమిని కాలనీవాసులకి తగ్గాలని సోమవారం పెద్ద ఎత్తున పురుషులు మహిళలు కాలనీవాసులు ఆర్డిఓ ఎమ్మార్వో కార్యాలయాలకు వెళ్లి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు దీనిపై అధికారులు స్పందించి తప్పకుండా ఎస్సీ కాలనీ వాసులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో చిన్నం జాన్ బాబు, సిద్దెల ప్రసాదు, వంగూరి వెంకటరత్నం గుండె రాజేష్, వంగూరి వెంకటి ,మంగళంపల్లి వెంకటేశ్వర్లు ,వంగూరు గోపి, చిన్నం వెంకటేష్ ,కురుమూర్తి శ్రీను, చిన్నం రవి, సిద్దెల కార్తీక్, మహిళలు సునీత ,నాగలక్ష్మి ,సునిత, చిట్టెమ్మ మార్తమ్మ మరియమ్మ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ మే 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిలిత సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు, దర్తి ఆబా యోజన, జూన్ 2 న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు, పౌరసరఫరాలు తదితర అంశాలపై సమీక్షించారు. ముఖ్యంగా వచ్చే వానకాలం రైతులను ప్రత్యామ్నాయ పంటలతోపాటు, అంతర పంటలవైపు ప్రోత్సహించాలని, ఆ విధంగా ప్రణాళిక రూపొందించాల్సిందిగా వ్యవసాయ శాఖ జిల్లా అధికారిని ఆదేశించారు. జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథి సందేశానికి ఆయా శాఖల అధికారులు వెంటనే వారి శాఖలకు సంబంధించిన నోట్స్ ను చేయాలని ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని ఆదేశించారు. వేడుకల సందర్భంగా అవసరమైన ఇతర అన్ని ఏర్పాట్లను చూడాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్తీ ఆభా యోజన కింద కింద పెండింగ్లో ఉన్న ప్రతిపాదనలు సమర్పించాలని, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల పరిశీలన జాబితాను అప్డేట్ చేయాలని చెప్పారు. కాగా ఈ సోమవారం 84 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించగా, ఎప్పటిలాగే వ్యక్తిగత అంశాలు, ఉద్యోగ ఉపాధి అంశాలకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి ,డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఇతర అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# అలరించిన సినీ స్వరాభిషేకం

**మిర్యాలగూడ, మే 26, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ కళావేదిక ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మిర్యాలగూడ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నటసార్వభౌముడు ఎన్టీఆర్ జయంతి మే 28 ని పురస్కరించుకొని నిర్వహించిన సినీ స్వరాభిషేకం కళాభిమానులను ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మిర్యాలగూడ కళావేదిక సభ్యులు మాట్లాడుతూ సాంఘిక, పౌరాణిక సినిమాలలో అనేక పాత్రల ద్వారా ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని ముఖ్యంగా పౌరాణిక సినిమాలలో రాముడు గా భీముడుగా కృష్ణుడుగా కర్ణుడుగా అనేక పాత్రలు తన నట విశ్వరూపానికి నిదర్శనమని ప్రతి సంవత్సరం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మిర్యాలగూడ కళావేదిక ఆధ్వర్యంలో స్వరాభిషేకం నిర్వహించడం జరుగుతుందని గొప్ప కళాకారులను స్మరించుకోవడమే కళావేదిక ఉద్దేశమని అన్నారు. స్థానిక గాయనీ గాయకులు ఏలే సత్యనారాయణ, ఎం సత్యనారాయణ చారి, జె. శ్రీనివాస చారి, కందుకూరి సుదర్శన్, గుంటోజు సత్యనారాయణ చారి, కే.శ్రీనివాస్, ఆర్వి ప్రతాప్, ఎస్ సత్యనారాయణ, ఆదిమల్ల ఎల్లయ్య,శేఖర్, సరస్వతి అండాలు, వి నాగమణి, మైథిలి,యం నాగమణి, తదితరులు ఎన్టీఆర్ నటించిన చిత్రాల్లోని పాటలు పాడి సభికులను అలరించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ పాలకవర్గం జి సాయిలు,మందడి లక్ష్మమ్మ, మాధవరావు, రవీందర్, జనార్ధన్, ఉమాకర్ రెడ్డి సైదులు,వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

